# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 238 | హైదరాబాద్ | గురువారం | 12- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస

- ఆడబిడ్డల నుంచి ప్రతివర్గం అరిగోస పడుతోంది
- చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారు
- ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతిపాలు
- మీ తీరు చూసి రాష్ట్ర ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు
- సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ..
- ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్, డిసెంబర్11(ప్రజాక్షేత్రం:

చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు.

గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా మిగతా 2లో...

## రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

- యూపీఎస్సీ మెయిన్స్‌లో 20 మంది ఉత్తీర్ణత
- మెయిన్స్‌లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



హైదరాబాద్, డిసెంబర్11(ప్రజాక్షేత్రం:

యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యం లో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. మిగతా 2లో..

## ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

- సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం
- శరద్ పవార్‌తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ



న్యూఢిల్లీ, డిసెంబర్11(ప్రజాక్షేత్రం:

ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత మిగతా 2లో..

## 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తి

- విమానాశ్రయాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి
- మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



హైదరాబాద్, డిసెంబర్11(ప్రజాక్షేత్రం:

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం విమానాశ్రయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. 2026 జూన్ నాటిక భోగాపురం విమానాశ్రయం పూర్తవుతుందని పేర్కొన్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో బుధవారం జరిగిన ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి వెనుక ఏపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఉందన్నారు రామ్మోహన్ నాయుడు. దాదాపు రెండు దశాబ్దాల కిందట 5 వేల ఎకరాల భూసేకరణ అంటే మామూలు విషయం కాదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులపై ఫోకస్ చేస్తోందన్నారు. అయితే ఇందుకు చంద్రబాబు ప్లానింగే కారణం అన్నారు. ఇంకా చెప్పాలంటే దేశంలోని ఐటీ విప్లవం వెనక టీడీపీ అధినేత చంద్రబాబు కృషి ఉందన్నారు. ఐటీ ద్వారా దేశం వేగంగా అభివృద్ధి మిగతా 2లో..

## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

- అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు
- బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది
- తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు



హైదరాబాద్, డిసెంబర్11(ప్రజాక్షేత్రం:

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు మిగతా 2లో..

## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు




2లో

## కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు విస్తరణ నిధులు పెంపు

- రూ.446.13 కోట్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ



హైదరాబాద్, డిసెంబర్11(ప్రజాక్షేత్రం:

హైదరాబాద్ నగరంలోని కొండాపూర్ వైపు నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు లేన్ల ఫ్లైవర్ (ఇరు వైపుల) నిర్మాణం, గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ నుంచి గ్యాస్ కంపెనీ గుండా గచ్చిబౌలి జంక్షన్ వరకు 120 అడుగుల మేర రోడ్డు విస్తరణ పనులకు గతంలో మంజూరు చేసిన రూ.435 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రూ.11.13 కోట్ల మేర స్వల్పంగా పెంచి మొత్తం రూ.446.13 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.దాన మిగతా 2లో...

## ముత్యాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు



హైదరాబాద్, డిసెంబర్11(ప్రజాక్షేత్రం:

సికింద్రాబాద్ కుమ్మరి గూడలోని శ్రీముత్యాలమ్మ గుడిలో అమ్మవారి పునఃప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య మిగతా 2లో...

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

గురువారం 12 డిసెంబర్ 2024

# కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస

మెదటిపేజీ తరువాయి

లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి. ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏక కాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు. బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. వానాకాలం సీజన్ లో పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు. యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తెలంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోంది. ఇక అశోక్ నగర్ లో నిరుద్యోగులతో ఫోటోలకు ఫోజులుకొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది. ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. అరకొరగా నడిచిన ఫ్రీ బస్సు స్కీమ్ తప్ప మహిళలకు ఒరిగిన ప్రయోజనం ఒక్కటీ లేదు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ .2500 హామీకి 365 రోజులు గడిచినా మోక్షం లేదు. నయా పైసా ఇచ్చే దిక్కులేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మీ ఢిల్లీ పార్టీ చేసిన ప్రకటనలోని డొల్లతనాన్ని తెలంగాణ ఆడబిడ్డలు పసిగట్టేశారు. కల్యాణలక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టి.. చివరికి అసలు పథకానికి కూడా ఎసరు పెట్టిన దగుల్బాజీ పాలన మీది. ఏడాది కాలంగా కల్యాణలక్ష్మి సాయం అందని పేద తల్లిదండ్రులు కాంగ్రెస్ కు శాపనార్థాలు పెడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లను 4 వేలకు పెంచుతామని, దివ్యాంగుల పించన్ ను 6 వేలు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాదైనా అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానాలకు నిదర్శనం. ఇచ్చే పించన్లలో కూడా రెండు నెలలు ఎగ్గొట్టి నిరుపేదల నోటికాడి బుక్కను లాగేసుకున్న కాంగ్రెస్ సర్కారుకు వారి పాపం తగలక మానదు. హైడ్రా పేరిట హంగామా సృష్టించి నిరుపేదలకు నిలువ లేకుండా చేసిన పాపం మీ కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. మూసీ బ్యూటిఫికేషన్ పేరిట మీ లక్షన్నర కోట్ల లూటిఫికేషన్ ప్లాన్ కూడా బట్టబయలైంది. బీఆర్ఎస్ హయాంలోనే ఎస్టీపీల నిర్మాణం పూర్తయినా కూడా, ఈ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు టార్గెట్ పెట్టడం మూసీలో మీ మూటల వేటకేనని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. కనికరం లేని ముఖ్యమంత్రి ఆదేశాలతో.. కాంగ్రెస్ సర్కారు కూల్చివేతలకు కేరాఫ్ గా మారితే.. ఉద్యమానికి కేంద్రబిందువుగా ఉన్న తెలంగాణ భవన్.. జనతా గ్యారేజీగా మారింది. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. కన్నీళ్లొచ్చినా బాధితులు తలుపుతట్టే ఏకైక గడపగా తెలంగాణ భవన్ నిలిచింది. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకుని హైడ్రా, మూసీ బాధితుల వరకూ అందరినీ కడుపులో పెట్టుకుని కాపాడే రక్షణ కవచం.. తెలంగాణ భవన్ అనే విషయాన్ని మీరు కూడా గుర్తుపెట్టుకుంటే మంచిది. ఓవైపు కూల్చివేతలే కాదు.. బూటకపు ఎన్ కౌంటర్ల పేరిట కాల్చిచంపుతున్న కాంగ్రెస్ సంస్కృతిని మరోసారి తెలంగాణలో అమలుచేయడం దిగ్భ్రాంతికరం. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా సాగుతున్న మీ పాలనా తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోంది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువుచేసింది. ఓవైపు అల్లుడి ఫార్మా కంపెనీ కోసం, మరోవైపు అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం సొంత నియోజకవర్గం కొడంగల్ లో సీఎం బలంవంతంగా భూములు లాక్కునే కుట్రను దళిత, గిరిజన ఆడబిడ్డలు ఢిల్లీ వేదికగా ఎండగట్టినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిరాలేదు. ఫార్మా విలేజీ ప్లాన్ బెడిసికొట్టిందనే కక్షతో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట మీ ప్రభుత్వం మరో కుతంత్రాన్ని తెరపైకి తెచ్చి పచ్చని భూముల్లో చిచ్చుపెట్టే పన్నాగాలను ప్రజలు మరోసారి తిప్పికొట్టడం ఖాయం. అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రజాధనాన్ని లూటీచేసిన సర్కారుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ చీకటి చరిత్రను లిఖించింది. సీఎం బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్ నుంచి మొదలుకుంటే.. 1100 కోట్ల పౌరసరఫరాల స్కామ్, మంత్రి పొంగులేటి కుమారిడికి అప్పజెప్పిన కొడంగల్ లిఫ్ట్ పనుల దాకా.. అడుగడుగునా వేల కోట్ల అవినీతే తాండవిచ్చింది. ఇక మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఏకంగా లక్షన్నర కోట్లకు ముఖ్యమంత్రి రేవంత్ వేసిన స్కెచ్ ను చూసి యావత్ సమాజం నివ్వెరపోయింది. గోదావరి జలాలను మూసీకి తరలించే అంచనాలను 1100 కోట్ల నుంచి 5500 కోట్లకు అమాంతం పెంచేయడం మీ దోపిడీకి పరాకాష్ట. ఈ స్కాములే తాచుపాములై మీ కాంగ్రెస్ ను వెంటాడటం ఖాయమని ఘంటాపథంగా చెబుతున్నాను. ఇక ఎప్పుడు చూసినా రాజ్యాంగ విలువలు వల్లెవేసే మీకు, ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిదికి లబ్ది చేకూర్చిన సీఎంను తప్పించే దమ్ముందా అని తెలంగాణ సమాజం పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నా. ఓవైపు సీఎంతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న మీకు రాజ్యాంగాన్ని తాకే నైతిక హక్కు కూడా లేదని స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. కాంగ్రెస్ కు అధికారమిస్తే తెలంగాణకు అంధకారమేనని చేతల ద్వారా నిరూపించిన మీ పార్టీని చరిత్రే కాదు.. భవిష్యత్తు కూడా క్షమించదు. ఉద్యమంలో కోట్లాది మందిలో స్ఫూర్తినింపిన తెలంగాణ తల్లి దివ్య, భవ్య స్వరూపాన్ని అవమానించి, ప్రజలపై కాంగ్రెస్ తల్లిని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ఒకప్పుడు బలిదేవత అని సోనియాగాంధీని తిట్టిపోసి, ఇప్పుడు చిల్లర పన్నాగాలకు తెరలేపాడు. తలరాతలు మారుస్తానని గద్దెనెక్కి తెలంగాణ తల్లిని, తెలంగాణ అస్థిత్వ ఆనవాళ్లను మార్చే కుటిల యత్నాలకు పాల్పడుతున్నాడు. ఈ నీచమైన, భావదారిద్ర్య చర్యలు భవిష్యత్తులో మీ పార్టీ మెడకే చుట్టుకోవడం ఖాయమని స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నాను. గత పదేళ్లు మేము తెలంగాణ పునర్నిర్మాణంపై దృష్టిపెట్టాం తప్ప.. పనికి మాలిన ఆలోచనలు చేయలేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడు. అందులో భాగంగానే కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్ ని అధికార చిహ్నం నుంచి తొలగించాడు. తాజాగా తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ తల్లిని తెలంగాణ ప్రజలపై బలవంతంగా రుద్దే కుట్ర చేశాడు. . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం-అమరవీరుల స్తూపం మధ్య తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో తెలంగాణ సమాజం యావత్తు వ్యతిరేకించినా, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బలవంతంగా ప్రతిష్టింపజేశాడు. ఆత్మగౌరవం, స్వయంపాలన నినాదాలతో సాధించుకున్న తెలంగాణలో ఈ విష సంస్కృతిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోండి. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ అంటే గౌరవం ఉన్నప్పటికీ కేవలం రేవంత్ రెడ్డి చేసిన ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రతి స్పందనగా అసలైన తెలంగాణ చరిత్రను, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన, తెలంగాణ సమాజంపైన ఉన్నది. ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ మరియు ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి సంస్థ పేరును మార్చడంతో పాటు తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మీ పార్టీ కార్యాలయమైన గాంధీభవన్ కు సకల మర్యాదలతో సాగనంపుతామని నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా స్పష్టంచేస్తున్నాను. మీ కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ ను మీ ముఖ్యమంత్రి ఇకనైనా మానుకుంటే మీకే మంచిది. చేతనైతే హామీలు అమలుచేయండి, లేదంటే తెలంగాణ ప్రజల ముందు లెంపలేసుకుని క్షమాపణలు కోరండి. అంతేకానీ, మేము పదేళ్లలో పెంచిన రాష్ట్ర సంపదను దోచుకుని, ఘనమైన తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను చెరిపేస్తామంటే సహించేది లేదు. మళ్లీ తెలంగాణను దశాబ్దాల సంక్షోభంలోకి నెట్టివేసి చేతులు దులుపుకుంటామంటే మాత్రం చూస్తూ ఊరుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు.

## రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

మెదటిపేజీ తరువాయి

వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్ క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

## ముత్యాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

మెదటిపేజీ తరువాయి

నేతలు, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు, హెూమాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూ.. గతంలో సికింద్రాబాద్ ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని.. వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక శాసన సభ్యుడి విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ పునఃప్రతిష్ఠ చేయడం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందజేసే విధంగా వేద పండితులతో పునఃప్రతిష్ఠ చేసుకొని దేవదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా దేవాలయాలు, ప్రార్థన మందిరాల పట్ల రాజకీయం చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఆ ముత్యాలమ్మ వారికి రెండు చేతులు జోడించి ప్రజలంతా సుఖ సంతోషాలతో.. ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దేవాలయాలను కాపాడుకోవాలి.. విద్రోహం జరిగినపుడు అందరం కలిసి ఎదుర్కోవాలి కానీ రాజకీయాలు తగదు అన్నారు. ప్రజల విశ్వాసం కాపాడేలా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం ముత్యాలమ్మ ఆలయంలో మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అమ్మవారి ఆలయాన్ని ప్రభుత్వ ఖర్చుతో నిర్మించడంతో పాటు.. పంచలోక విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కొంతమంది రాజకీయ లబ్ధికోసం మత విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని హెచ్చరించారు. శ్రీ ముత్యాలమ్మ తల్లిని బీజేపీ ఎంపీ ఈటెల దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఆలయంపై దాడి చేసిన వారిని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.


## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

హైదరాబాద్, డిసెంబర్11(ప్రజాక్షేత్రం:

గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదింవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా%%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

## కేజీబీవీ పాఠశాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

భీంగల్ డిసెంబర్ :11(ప్రజాక్షేత్రం) :



భీంగల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం ఎంఈఓ స్వామి తనిఖీ చేయడం జరిగింది. కేజీ బీవీ పాఠశాలలోని వంట సరు కులు ,కూరగాయలు, బియ్యం,వంటగది పరిసరాలను పరిశీలించడం జరి గింది. విద్యార్థినులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన,నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రత్యేక అధికారి అనురాధకు సూచించడం జరిగింది.

## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

మెదటిపేజీ తరువాయి

ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శిం చారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేర న్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూ రంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

మెదటిపేజీ తరువాయి

అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేర కు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడం తో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గా లు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి.అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించా రు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు విస్తరణ నిధులు పెంపు

మెదటిపేజీ తరువాయి

కిషోర్ మంగళ వారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే గతంలో మంజూ రు చేసిన నిధులను సవరించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఆర్థిక శాఖ అనుమతితో ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు వివరించింది. ఈపీసీ (ఇంజ నీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణ పనులకు అవసరమైన తదుపరి చర్యలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తీసుకుంటారని వివరించింది. కాగా 'వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం' (ఎస్ఆర్‌డీపీ) కింద ఈ ఫ్లైఓవర్, రోడ్డు విస్తరణ పనులను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొ రేషన్ నిర్మించనుంది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే మొదలుకానున్నాయి. ఈ నిర్మాణాలకు పూర్తయితే నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు మరింత తగ్గనున్నాయి.

## 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తి

మెదటిపేజీ తరువాయి

చెందుతుందని చంద్ర బాబు నమ్ముతారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'దేశంలో విమా నాశ్రయాల నిర్వహణలో బెస్ట్ టెక్నాలజీ వాడుతున్నాం. తాజాగా ఏఐ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించాను. దేశ వ్యాప్తంగా 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీ వినియోగిస్తున్నాం. ఎయిర్‌పోర్టులు అంటే కేవలం రవాణా సౌకర్యం కాదు. అది ఎందరికో ఉపాధి సైతం కల్పిస్తున్నాయి. ఎయిర్‌పోర్టులో డేటా అనలటిక్స్ వినియోగించి మరింత మెరుగ్గా సేవలు అందిస్తాం. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థలో మార్పులు, టెక్నాలజీ వినియోగం కారణంగా ప్రపంచ దేశాలు భారత్ వెట్కపు చూస్తున్నాయి. తెలంగాణలో వరంగల్ విమానాశ్రయంతో పాటు, ఏపీలోని భోగాపురం ఎయిర్‌పోర్టుల ను త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నాం. 2026 జూన్ కల్లా భోగాపురం విమానాశ్రయం పూర్తి చేస్తాం. విమానాశ్రయంలో ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభించడం ఒక మైలు రాయి' అని అన్నారు. విమానాశ్రయాల సౌత్ అండ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎస్‌జీకే కిషోర్ ఈ ఫీచర్ గురించి మాట్లాడుతూ.. మా కొత్త-ూ×-ఎనేబుల్డ్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్, ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ పనులను ఆధునీకరించడంలో, ప్రయాణీకులకు మెరుగైన సేవల్ని అందిస్తుంది. రియల్ టైమ్ డేటా విశ్లేషణ, ప్యాసింజర్స్ వెయిటింగ్ టైమ్ తగ్గించనున్నాం. మెరుగైన భద్రతా సేవలు లభిస్తాయి. భారత్‌లో 73 శాతం ఈ-కామర్స్, టెక్ స్టార్టప్‌లు-ూ×, వెబ్ 3.0 అప్లికేషన్‌ల ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నారని నివేదిక వచ్చిందని తెలిపారు.

## అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి..

### - తాటికొండ రాజయ్య డిమాండ్

హనుమకొండ డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):



శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజ య్య డిమాండ్‌చేశారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆర్టికల్ 14 ప్రకారం ఆయా రాష్ట్రాలు ఎస్సీ వర్గీ కరణ చేసుకోవచ్చని కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణలో వర్గీకరణ చేస్తామని, ఆ తర్వాతే ఉద్యోగ నోటిఫికే షన్లు ఇస్తామని మాయమాటలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి పాత రిజర్వేషన్ ప్రకా రం ఉద్యోగాల భర్తీ చేస్తున్నాడని ధ్వజ మెత్తారు. కమిషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తుండడంతో మాదిగలు చాలా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ ఇవ్వడంలోనూ సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని అన్నారు. సీఎం రెండు నాలుకల ధోరణితో మాలలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ మాదిగ, మాలల మధ్య దుమారం లేపుతున్నాడని ఆగ్ర హం వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ఎస్సీ వర్గీ కర ణపై తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపి తే నాడు బీజేపీ తాత్సారం చేసిందని తెలిపారు. కుల గణన ఆధారంగా మా వాటా మాకు ఇవ్వాలని రాజయ్య డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి 1994 నుంచి నేటి వరకు దళి తుల హక్కులు దోచుకుంటున్నాడని, మాదిగలకు చేసింది శూన్యం అన్నారు. మాదిగల అస్థిత్వం కోసం దండోరా ఉద్యమంలో ఉన్న తనకు అనేక ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. మాదిగలను ఎన్‌కౌంటర్ చేయించ డంతోపాటు, దండోరా ఉద్యమంలో పాల్గొన్నవారిపై కేసులు పెట్టించి దండోరా నేతలను చీల్చిన చరిత్ర కడియందే అని రాజయ్య మండిపడ్డారు.

## అడవి పందుల కోసం కరెంట్ వైర్లు అమర్చిన వారిపై బైండోవర్ కేసు

- ఎస్సై ఎస్.లక్ష్మి కాంతం

ప్రత్తిపాడు డిసెంబర్ 11
ప్రజాక్షేత్రం ప్రతినిధి



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వాకపల్లి గ్రామంలో వ్యవ సాయ భూముల్లో అడవి పందులు మరి యు ఇతర జంతువుల వేటా డడం కొరకు కరెంట్ వైర్స్ పెడుతున్నారనే సమాచారం తో ప్రత్తిపాడు ఎస్సై ఎస్.లక్ష్మికాంతం విచా రణ చేపట్టారు. పోతులూరు గ్రామానికి చెందిన మడికి సూరిబాబు,లంపకలోవ గ్రామానికి చెందిన చిన్నిం జయబాబు కలిపి వాకపల్లి గ్రామంలో అడవి పందుల కోసం వ్యవసాయ భూముల్లో కరెంట్ వైర్లు పెడుతున్నారని విచారణలో తేలగా వాళ్ళిద్దరిపై కేసు నమోదు చేసి వారిని ప్రత్తిపాడు మండల తహసీల్దార్ కి రెండు లక్షల రూపాయలకి బైండోవర్ చెయ్యడం జరిగిందని ఎస్సై ఎస్.లక్ష్మికాంతం తెలిపారు.అడవి పందులతో పాటు ఏ ఇతర జంతువులని వేటాడడం కొరకు గ్రామాల్లో కానీ,వ్యవసాయ భూముల్లో కానీ కరెంట్ వైర్లు పెట్టడానికి ప్రయత్నించి న,పెట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.మీ గ్రామాల్లో ఇటువంటివి జరుగుతున్నాయని తెలిస్తే మీ దృష్టికి వచ్చిన వెంటనే తెలియపర్చాలని ఎస్సై ఎస్. లక్ష్మికాంతం అన్నారు.

## గీతా జయంతి వేడుకలకు సహకరించిన అందరికీ గీతాచార్యుల అనుగ్రహం లభించాలి

- నిర్వాహక కమిటీ ఏం ఎస్ ఎస్ ఆర్ వర్మ
- వికాస తరంగిణి ఆంధ్ర ప్రదేశ్
- వైభవంగా సంపూర్ణ భగవద్గీత పారాయణ



విశాఖపట్నం, డిసెంబర్ 11, 2024 (ప్రజాక్షేత్రం):

అపర రామానుజులు ఆధ్యాత్మిక ఆచార్యులు త్రిదండి చినజీయర్ స్వామి నిర్వహణలలో జరిగిన గీతా జయంతి వేడుకలకు ప్రత్యక్షంగా, పరోక్షం గానూ, సహకరించిన వారందరికీ గీతాచార్యుల అనుగ్రహం లభించాలి అని నిర్వాహక కమిటీ ఏం ఎస్ ఎస్ ఆర్ వర్మ తెలిపారు. వారి జ, వికాస తరంగిణి సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకల్లో విశాఖ పట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో వాలంటీర్లు, భక్తులు పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు ఉదయం, సాయంత్రం కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, ఆచార్యుల మంగళా శాసనాలు సంపూర్ణంగా పొందాం న్నారు. ముఖ్యంగా చివరి రోజున వివిధ పాఠశాలల నుంచి సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొనడం ఆనంద దాయకంగా నిలిచిందన్నారు.

## వసతి గృహాల్లో కలెక్టర్ తనిఖీలు..



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11( ప్రజాక్షేత్రం):

పరిగి మండల కేంద్రంలోని గిరిజన బాలికల, మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేయ డం జరిగింది. వంటగదిని పరిశీలించారు.వసతి గృహాల్లో నాణ్యత తో కూడి న భోజనాన్ని అందించాలని కలెక్టర్సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, తాసిల్దార్ అనంద్ రావు, ఎంపీడీవో కరీం మరియు తదితర అధికారులు పాల్గొన్నారు.

## గద్వాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి...

- పరిశ్రమల శాఖ మంత్రిని కలిసిన గద్వాల ఎమ్మెల్యే



గద్వాల్,డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):

హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పరిశ్రమలు %డ% కమర్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్ శాఖల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబుని గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గద్వాల్ ఎమ్మెల్యే ,మంత్రిని గద్వాల నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలనీ మా ప్రాంతం అన్ని విధాలుగా అనుకూలంగా మూడు రాష్ట్రాలకు కూడలిగా ఉందని మానవ వనరులు పుష్కళంగా ఉన్నాయని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

# మొన్న పెర్కిట్ నిన్న ఆర్మూర్ రేపు ఎక్కడో..?

- అన్ని జాగ్రత్తలు ఉన్న దొంగతనాలు మాత్రం ఆగడం లేదు.
- రోజురోజుకు పెరుగుతున్న దొంగతనాలు.
- పోలీసులకు సవాళ్లు విసురుతున్న దొంగలు.
- దొంగల ముఠా దిగిందని ప్రజలు భయమాందోళన.
- దర్జాగా దొంగతనాలు,వారికి భయమేలేదు






నిజామాబాద్ డిసెంబర్:11(ప్రజాక్షేత్రం):

ఆర్మూర్ పట్టణంలోని దొండి మెడికల్లో రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.ఆర్మూర్ నడిఒడ్డున పోలీస్ స్టేషన్ పోయే రోడ్డులో హైవే పక్కనే ఉన్న మెడికల్‌లో చోరీకి పాల్పడ్డారు.టాటా మ్యాజిక్ వాహనంలో వచ్చిన ఆరుగురు దొంగలు షెటర్ లేపి లోపలికి ప్రవేశించారు.ఉదయం 4 గంటల ప్రాంతంలో దొంగతనం చేసినట్లు సీసీ.ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యింది.కౌంటర్లో సుమారు 5 లక్షల రూపాయలు,వరకు దొంగిలించారు. అలాగే సీసీ ఫుటేజ్ డివిఆర్‌ను సైతం ఎత్తుకెళ్లారు.నిత్యం ప్రజలు తిరిగే ప్రాంతంలో ఈ దొంగతనం జరగడం ఆచర్యానికి గురిచేసింది విషయం తెలుసుకున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు అనంతరం సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ సత్య నారాయణతెలిపారు.ఎలాగైనా ఆర్మూర్‌కు దిగినముఠాను పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## జర్నలిస్టుల క్రీడలు అభినందనీయం

- గోడ పత్రిక ట్రోఫీ ఆవిష్కరించిన కంచర్ల
- 16 నుంచి 22 వరకు నిర్వహణ

ఏపివిపికాలనీ, డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):

సమాజ సేవలో నిరంతరం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఏపి ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్, ఉపాకార్ ట్రస్టు అధినేత కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. ఈనెల 16 నుంచి 22 వరకు జీవీఎంసీకి చెందిన ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో విశాఖ మీడియా క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను , ట్రోఫీలను కంచర్ల ఎంవీపీలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు మీడియా మిత్రులు పోటీలు నిర్వహించుకోవడం వల్ల వారిలో క్రీడా స్ఫూర్తి పెరగడంతో పాటు శారీరక దేహదారుడ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ టోర్నమెంటులో విజేతలు ఎవరైనా అందరూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. టోర్నీకి తన వంతు సహకారం అందిస్తామన్నారు. కళాకారులు, జర్నలిస్టులు సమాజానికి రెండు కళ్లులాంటివారన్నారు. వారు బాగుంటే సమాజం మరింతగా బాగుటుందని ఆయన ఆకాంక్షించారు.




సింహాచలం దేవస్థానం మాజీ ధర్మకర్త, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు , జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ టోర్నమెంట్ పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని కోరారు. అలాగే పాల్గొంటున్న జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తరహా టోర్నమెంట్ వల్ల అందరూ ఒకే వేదికపై కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని , ఐక్యతకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు గురుప్రసాద్, మదన్ ,ఈశ్వరరావులతో పాటు కళాకారులు గెంబలి జగదీష్, నెహ్రూ తదితరులంతా పాల్గొన్నారు.

### ఇటిక్యాల మండల కేంద్రంలో కబడ్డీ అండ్ కోకో పోటీలను ప్రారంభించిన

## అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప

- వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్
- గద్వాల్ గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు

ఇటిక్యాల,డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):

జోగులాంబ గద్వాల జిల్లా, ఇటిక్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప,వైస్ చైర్మన్ పచ్చార్ల కుమార్,గద్వాల్ గ్రంథాలయ చైర్మెన్ నీలి శ్రీనివాసులు కబడ్డీ ,కోకో, క్రీడోత్సవాలను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగ






అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా తమ ప్రతిభను చూపించాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి కోరిక మేరకులిపల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయికి రాణించాలన్నారు ఈ క్రీడలలో అర్హులైన వారిని జాతీయస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తారని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,స్కూలు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను ఇవ్వడం జరిగింది

- పేద కుటుంబం ఎంతో ఆనందం..

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 ( ప్రజాక్షేత్రం):

వికారాబాద్ నియోజకవర్గంలోని కోట్పల్లి మండలం ఎన్నారం గ్రామంలో బుధవారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు,కోట్ పల్లి మండలం ఎన్నారం గ్రామంలో బోయిని ఎల్లమ్మ భర్త హన్మాత్‌కు 60,000/-రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటోళ్ల.వెంకట్ రామ్ రెడ్డి,కోట్ పల్లి మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మందుల.శ్రీనివాస్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ పటోళ్ల.నర్సింహా రెడ్డి,కోట్ పల్లి మండలం యూత్ కాంగ్రెస్




నాయకులు జడల.గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగరి.శివయ్య,కావాలి.ఆ నంత్తయ్య, బేగరి. నర్సిములు, చిటేపు.అంజి రెడ్డి,పోలీస్.కృష్ణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులుఎం. వీరేంద్రరెడ్డి, కె.విష్ణుకాంత్రెడ్డి, బోయిని. శ్రీనివాస్, బివెంకటేష్,బి.అనంత్ రామ్,తదితరులు పాల్గొన్నారు.

### ప్రసాద్ గార్డెన్స్ వద్ద రెవెన్యూ సదస్సులో

## పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- సదస్సుకు హాజరైన జాయింట్ కలెక్టర్, జోనల్ కమిషనర్, రెవెన్యూ సిబ్బంది, కూటమి శ్రేణులు




విశాఖ, దక్షిణం, డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):

విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ , 35 వార్డ్ లో గల ప్రసాద్ గార్డెన్స్ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుల ధ్రువీకరణ, ఆదాయం, నేటివిటీ సర్టిఫికెట్ లు, భూ సంబంధిత అంశాలు పై సదస్సులో వివరించారు.ఈ సమావేశంలో స్థానిక ప్రజల రెవెన్యూ సమస్యలను వివరంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సదస్సులో భూమి సమస్యలు, పథకాల అమలు మరియు గ్రామ అభివృద్ధి అంశాలపై ప్రత్యేక చర్చలు జరిగాయి. ప్రజల అవసరాలను శ్రద్ధగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం కల్పించడానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్ , జోనల్ కమిషనర్ నాయుడు , డిప్యూటీ తసీల్దార్ జిలానీ , రెవెన్యూ సిబ్బంది, స్థానిక కార్పొరేటర్ భాస్కర్ రావు , మాజీ కార్పొరేటర్ ఆనంద్ , స్థానిక కూటమి అధ్యక్షులు త్రినాథ్, రాము రెడ్డి ,కూటమి శ్రేణులు రఘు, సతీష్, గుణ, రహమాన్ , నగేష్ , మంగా , కళావతి , అరుణ, సంధ్య , ఆర్టీవో శ్రీను , రాము , నవీన్ , చంద్ర, శ్రవణ్ గారు, వల్లి రమణ , అశోక్ , ప్రజలు పాల్గొన్నారు.....

## సేవా భూషణ్ అవార్డు అందుకున్న చైర్మన్ తీళ్ళ అప్పల స్వామి




విశాఖపట్నం, డిసెంబర్ 11(కథాక్షేత్రం):

స్వేచ్ఛగా ,స్వాతంత్రంగా బ్రతగడం ప్రతి ఒక్కరు జన్మ హక్కు కావున కులం, మతం,జాతి,వర్ణం,లింగ బేధం లేని, ఇతర కారణాలతో అసమాన తలు, వివక్షలేని సమాజం కోసం, నిరుపేదలకు,చదువు లేని వారికి చదువు నేర్పించటం,సమాజం పట్ల అవగాహన లేని వారికి,విద్య,వైద్యతో పాటు వారి కుటుంబాలను అనాగరికత నుండి నాగరికతకు మార్చడానికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థ స్టీవెన మన్ అండ్ ఉమన్ చారిటబుల్ ట్రస్ట్ ను హ్యుమన్ రైట్ ఫౌండేషన్ వారు గుర్తించి అంతరార్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భముగా సేవ భూషన్ అవార్డు ను కాకినాడ లో 10.12.2024 , డి-కన్వెన్షన్ హాల్ నందు జిల్లా SP ,జిల్లా జడ్జ్ సమక్షములో సాలువా కప్పి, దండవేసి,అవార్డు ఇచ్చి సిన్మా నించి నందుకు చాలా సంతోషముగా ఉంది అని ఫౌండరు అండ్ చైర్మన్ తీళ్ళ అప్పల స్వామి మరియు కమీటి సభ్యులు,మిగిలిన నాతోటి NGO కూడ చాలా ఆనందించిన్నారు.



ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM

గురువారం 12 డిసెంబర్ 2024

# ఈ నెల 19న ఛలో సిద్దిపేట ఉమ్మడి మెదక్ జిల్లా మాదిగ విద్యార్థుల మహాసభను విజయవంతం చేయండి

- కొమ్ము శేఖర్ మాదిగ
- ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి
- ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి

**గజ్వేల్ డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా మాదిగ జాతిని మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ.. మాదిగ విద్యార్థులను సమాయత్తం చేయడంలో భాగంగా ఈ నెల 19వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో " ఉమ్మడి మెదక్ జిల్లా మాదిగ విద్యార్థుల మహాసభ" నిర్వహిస్తున్నామని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ తెలియజేశారు. ఈ ఉమ్మడి మెదక్ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఉబ్బని ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కాలేజి మాదిగ విద్యార్థుల సమావేశం ఏర్పాటు జరిగింది. అనంతరం మాదిగ విద్యార్థులతో నూతన కమిటీని నియమించడం జరిగింది.. ఈ నెల 19న సిద్దిపేటలో జరిగే మాదిగ విద్యార్థుల మహాసభకు మాదిగ ఉప కులాల విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ, ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు మైస రాములు మాదిగలు పాల్గొన్నారు.




మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్)

గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల నూతన కమిటీ నియామకంఅధ్యక్షులు కేశపాగ గౌతమ్ మాదిగ ఇన్చార్జి పెరుమల్ల సంజయ్ మాదిగ ప్రధాన కార్యదర్శి మనోజ్ మాదిగ అధికార ప్రతినిధి గదరాజు అజయ్ మాదిగ ఉపాధ్యక్షులు డాకాని అఖిల్ మాదిగ, బర్ల అభినవ్ మాదిగ, కొమ్ము రాకేష్ మాదిగ కార్యదర్శులు అజయ్ మాదిగ, రామంచ నవీన్ మాదిగ సహాయ కార్యదర్శులు వివేక్ మాదిగ, భాను ప్రసాద్ మాదిగ, విక్రమ్ మాదిగ, అరుణ్ మాదిగ కార్యవర్గ సభ్యులు జశ్వంత్ మాదిగ, ప్రదీప్ మాదిగ, ప్రభాస్ మాదిగ, మధన్ మాదిగ, రంజిత్ మాదిగ, అఖిల్ మాదిగ, వంశీకృష్ణ మాదిగ, అభిలాష్ మాదిగ, అరుణ్ మాదిగ, విష్ణు వర్ధన్ మాదిగ, తరుణ్ మాదిగ, అక్షయ్ మాదిగ, మనోజ్ మాదిగ, సుభాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటేషన్‌లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి..



**వికారాబాద్ జిల్లా డిసెంబర్ 11( ప్రజాక్షేత్రం):**

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో తెలంగాణ శాసనమండలి, శాసనసభ సభ్యులకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఓరియంటేషన్ లో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు..

## పత్రి రమణకి మాతృ వియోగం

- పరామర్శించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ప్రత్తిపాడు,డిసెంబర్ 11 ( ప్రజా క్షేత్రం ప్రతినిధి)**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పత్రి రమణ తల్లి సూర్యకాంతం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మాతృ వియోగంతో బాధపడుతున్న పత్రి రమణ,వీరబాబు, అచ్చారావు, గౌరీశ్వరరావు,వారి కుటుంబ సభ్యులని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ వెంట టిడిపి నాయకులు యాళ్ల విశ్వేశ్వరరావు,వెలుగుల నాని,కొమ్ముల కన్న బాబు,చెలంకూరి భాను,ముత్యాల రాంబాబు,తోటకూర బాబ్జి తదితరులు ఉన్నారు.

## ఉత్సవ విగ్రహాల సంప్రోష్ణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానము నందు జరిగిన ఉత్సవ విగ్రహాల సంప్రోష్ణ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే మెచ్చా గారిని శాలువాతో సత్కరించారు. అనంతరం అక్కడ ఉన్న భక్తులందరితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమ యం గడిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, అంకథ ఉమ మహేశ్వరరావు,మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గాజు బోయిన ఏసు బాబు,అబ్దుల్ జిన్నా,పాకనాటి శ్రీను,యార్లగడ్డ శ్రీను,దారా జనార్ధన్,దారా శ్రీను,ఇప్ప శేషాద్రి,రూపా రాంబాబు,తదితరులు ఉన్నారు.

## కార్యదర్శుల మీద అదనపు పని భారాన్ని తగ్గించండి..

- పంచాయతీ కార్యదర్శుల వినతి
- పని వేలలో రక్షణ కల్పించాలని వెల్లడి.

**పెద్దేముల్ డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):**




పంచాయతి కార్యదర్శుల మీద అదనపు పని భారాన్ని తగ్గించాలని బుధవారం మండల ప్రత్యేక అధికారి బి. సత్యనారాయణకు కార్యదర్శిలు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మాకు ఉన్న బాధ్యతలే కాకుండా అదనపు బాధ్యతలను అప్పగించి తీవ్ర వత్తిడికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. సెలవు దినాలలో కూడా మాతో పనులు చేయించుకుని ఎలాంటి అదనపు జీతభత్యాలు ఇవ్వకుండా ఇబ్బందులు కలిగిస్తున్నా రని వెల్లడించారు.ఏదైనా అదనపు పని అప్పగించినప్పుడు పనికి తగ్గ డబ్బులను చెల్లించాలని,అదేవిధంగా ఏదైనా సమాచారం అందించేటప్పుడు వాట్సాప్ ద్వారా, జూమ్ మీటింగ్ ద్వారా కాకుండా, సర్కులర్ ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా సుమారు పది నెలల కాలం నుండి పాలకవర్గం లేకపోయినా గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మిషన్ భగీరథ సర్వే, ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ.. ఈ మధ్యకాలంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో కీలక పాత్ర పోషించి అన్ని పనులను పారదర్శకంగా సంపూర్ణంగా నిర్వర్తించాము. సర్వే పూర్తయిన తర్వాత కూడా, డాటా ఎంట్రీ సమయంలో అధికారులకు సహాయకులుగా ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నాము. కాబట్టి ఇన్ని రకాలుగా మేము విధులు నిర్వహిస్తున్న, ఇంకా సరిపోదు అన్నట్టు అదనపు పని భారాన్ని అప్పగించడంతో ఏ గ్రామానికి కూడా సంపూర్ణంగా న్యాయం చేయలేకపోతున్నాం. కాబట్టి అదనపు పని భారాన్ని తగ్గించి మాకు విధులలో రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీడీవో జర్నప్ప, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జరగాలంటే పార్లమెంటే దిక్కు

**వలిగొండ డిసెంబర్ 11( ప్రజాక్షేత్రం)**




ఎస్సీ వర్గీకరణ జరగాలంటే పార్లమెంట్ దిక్కు అని మాల మహానాడు నాయకుడు దేవదాసు పేర్కొన్నాడు.రాజ్యాంగ సవరణ లేకుండా వర్గీకరణ ఎలా చేస్తారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న పార్టీలకు ఇది మంచి పద్ధతి కాదు అని. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మాల మహానాడు నాయకుడు ప్రజాక్షేత్రం రిపోర్టర్ సంగిశెట్టి దేవదాసు అన్నారు. అణగారిన వర్గాలు ఐక్యంగా ఉండాలని విడిపోతే బల హీన పడతారని రాజ్యాంగం పేర్కొందని తెలిపారు. వర్గీకరణ అవసరం లేదని త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలను మద్దతు కూడగట్టి ఎస్సీ వర్గీకరణ కోసం దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అన్నారు దళితులకు రాజ్యాధికారం దూరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ తెరపైకి తెచ్చారు అన్నారు ఆస్తులను పంచుకునేవారు కాదు ఆశయాలను పంచుకున్న వారే నిజమైన వారసులని సంగిశెట్టి దేవదాసు అన్నారు అన్నదమ్ములుగా ఉన్న మాల మాదిగలను దూరం చేయాలని. విడదీయాలని చిచ్చు పెట్టాలని చూస్తున్నారు. మాలమాదిగలు మిత్రులుగమనించాలి. దళితులందరూ ఐక్యంగా ఉండాలంటే పార్లమెంట్ ద్వారా చేసుకోవచ్చు ఎవరికి అభ్యంతరం ఉండదనిఅని అన్నారు.

## జర్నలిస్ట్ పై జరిగిన దాడిని ఖండించిన ప్రజా ప్రెస్ క్లబ్



**దమ్మపేట డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోనీ ప్రజా ప్రెస్ క్లబ్ లో సమావేశం అయినా పాత్రికేయులు టీవీ 9 జర్నలిస్ట్ పై దాడిచేసిన మంచు మోహన్ బాబు ను అరెస్ట్ చేసి హత్య యత్నం కేసు నమోదు చేయాలనీ లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చెప్పడతామని ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కే దస్తగీర్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశం లో క్లబ్ సభ్యులు అందరు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పూడి చర్ల గ్రామ రెవెన్యూ సదస్సు

**ఓర్వకల్ 11 డిసెంబర్ ప్రజాక్షేత్రం**



ఓర్వకల్ మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు ప్రశాంతంగా జరిగింది ఈ సదస్సు లో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతిఒక్కరికి న్యాయం జరిగే లా రెవెన్యూ సిబ్బందికి తాసిల్దారు ఆదేశించారు ఈ సదస్సులో ఎండోమెంట్ ఆఫీసర్స్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ పోలీస్‌శాఖ వారు గ్రామ సర్పంచ్ మరియు మాజీ సర్పంచ్లు శివుడు పుల్లారెడ్డి కాసేపు ప్రకాశం టిడిపి నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వాసం రాణి గారు మార్కెట్ చైర్మన్ స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర జిల్లా ఆదివాసి నాయక పోడు సేవ సంఘ నాయకులు శాలువాతో సత్కరించారు



**దమ్మపేట డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలో ఆదివాసి నాయకపోడు సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య, జిల్లా అధ్యక్షులు సోమిని శివశంకర ప్రసాద్ అధ్యక్ష తన మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి గారు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల దుర్గయ్య, అశ్వారావుపేట మండల అధ్యక్షులు నారం సీతారాం సింగ్, దమ్మపేట మండల అధ్యక్షులు రావుల రామకృష్ణ, నాయకపోడు సేవ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గీత జయంతి రోజు ఉచితంగా లక్ష భగవద్గీత పుస్తకాలు అందించిన గీతా రత్న మండ విజయ్ కుమార్ శర్మ

- ఎలాంటి తప్పులు దొర్లని భగవద్గీతను ప్రజలకు అందించాలనే ముఖ్య ఉద్దేశం



**విశాఖపట్నం,డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**

విశాఖలో గీతా జయంతి సందర్భముగా గీతా ఛానల్ ఫౌండేషన్ మరియు హైందవి ఫౌండేషన్ సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష విద్యార్థులతో 100శ్లోకాలు,1000 స్కూల్స్ లో యువ గీత పారాయణం చెయ్యడం జరిగింది.గీతా ఛానల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గీతా రత్న మండ విజయ కుమార్ శర్మ డిఏవి పబ్లిక్ స్కూల్,జడ్పీ హై స్కూల్, వేద పాఠశాలలు మరియు సంస్కృత పాఠశాలలో విశాఖ డిఏవి పబ్లిక్ స్కూల్ లో నిర్వహించడం విశేషం. విజయ కుమార్ శర్మ డిఏవి పబ్లిక్ స్కూల్ లో మాట్లాడుతూ భగవద్గీత పిల్లలను ఉద్దేశించి గీత పఠనం వలన ఉపయోగాలు మరియు గీత జయంతి అంటే హిందువులకు హత్యంత పవిత్ర దినం అని, గీత జయంతి ప్రతి సంవత్సరం మార్గశీర్షి మాసంలోని శుక్లపక్ష ఏకాదశి రోజు వస్తుంది. ఈ దినాన్నే అర్జునునిలోని అజ్ఞానాన్ని తొలగించేందుకు శ్రీకృష్ణుడు గీతను బోధించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఉచితంగా లక్ష భగవద్గీత పుస్తకాలను ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి శారద ప్రసంగించారు.

## నటుడు మోహన్ బాబు పై సంజీవ్ పార్దేమ్ ఫైర్

- మోహన్ బాబు పై తక్షణమే చర్యలు తీసుకోవాలి.
- వీధి రౌడీ లాగా ప్రవర్తించిన మోహన్ బాబు.
- జర్నలిస్టులు అంటే అంత అలుసా..!

**ఆర్మూర్ డిసెంబర్:11:(ప్రజాక్షేత్రం)**



వార్త కవర్ చేయడానికి వెళ్లిన మీడి యా ప్రతినిధులపై మోహన్ బాబు ఆవేశంతో రెచ్చపోవడమే కాక జర్న లిస్ట్ రంజిత్ చేతిలో ఉన్న లోగోను లాక్కొని వారిపై దాడికి దిగాడం సరైన పద్ధతి కాదని .మరో పక్క మీడియా ప్రతినిధుల ఫోన్‌లను బౌన్సర్లు లాక్కున్నారు. మీడియా ప్రతినిధులపై మంగళవారం నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని టి,యు, డబ్ల్యూ,ఐ, జే,యు జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ తీవ్రంగా ఖండిచారు. మీడియా ప్రతినిధులకు మోహన్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అయన ప్రకటన విడుదల చేసారు కాగ. మోహన్ బాబు వీధి గుండా లగ ప్రవర్తించారని ఆయన మండిపడ్డారు.మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడం సరికాదని ఆయన హితవు పలికారు. మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేయాలని అయన డిమాండ్ చేశారు. మోహన్ బాబుపై పోలీసులు సుమోటోగా తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## మాజీ సర్పంచ్ గారిని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి మరియు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



**ములకలపల్లి డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట నియోజవర్గం ములకలపల్లి మండలం సీతయ్య గూడెం గ్రామపంచాయతీ / గ్రామం లో కిడ్నీ ప్రోబ్లం మరియు కామెర్లుతో ఆసుపత్రిలో చికిత్స పొంది, విశ్రాంతి తీసుకుంటున్న జగన్నాధపురం ఉమ్మడి పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీ సోయం కృష్ణ గారిని మరియు అనారోగ్యంగా ఉన్న వారిసతీమణి శ్రీమ తి సోయం లక్ష్మి గారిని పరామర్శించిన సున్నం నాగమణి మాజీ జెడ్పిటిసి.మోరంపూడి అప్పారావు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు.శనగపాటి సీతారాములు మండల బీఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకుడు.పుష్పాల చంద్రావు మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. కుంజా వెంకటేశ్వర్లు. సున్నం సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

## సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



సంగారెడ్డి జిల్లాడిసెంబరు 11 జహీరాబాద్ (ప్రజాక్షేత్రం)

జహీరాబాద్ నియోజకవర్గ , జహీరాబాద్ పట్టణం .తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ కవి,సామాజికవేత్త డా.పెద్దగొల్ల నారాయణ. మన జహీరాబాద్ ప్రాంతాన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్న చైర్మన్ కు అభినందించారు. మంచి మన సున్న వారు పాలకుడు అయితే ప్రాంతం అంత దినదిన అభివృద్ధి లోకి వెళ్తుంది అన్నారు. ఇంకా ఎన్నో వినూత్న మైన అభివృద్ధి పథకాలు మన జహీరాబాద్‌లో విస్తృతంగా ప్రవేశపెట్టాలని,కోరుకుందాం.ఈ కార్య క్రమంలో సంగారెడ్డి పటేల్,శ్రీకాంత్ పాటిల్,మొహ్మద్ లియాకత్, రాజేంద ర్ సింగ్,మల్లికార్జున్,కిరణ్ గౌడ్,మొహమ్మద్ ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రారంభించిన ఎం.ఈ.ఓ పి. విటల్




నర్సాపూర్ నియోజకవర్గం డిసెంబర్, 11.( ప్రజాక్షేత్రం)

మెదక్ జిల్లా చిలాఫ్ చెడ్ మండలో. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (షాట్) ఆధ్వర్యంలో. సీఎం కప్ 2024 ను ప్రభుత్వం. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి, వరకు 36 రకాల క్రీడల విభాగాలను నిర్వహిస్తుంది. డిసెంబర్ నెల 10నుండి12వరకు మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. దీనిలో భాగంగా చిలాప్ చెడ్ మండలో ఎం.ఈ.ఓ పి. విట్టల్ వాలీబాల్. కబడ్డీ. క్రీడలను క్రీడాకారులతో ఆడి ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమం లోయం.అర్. ఓ ముసాధి.మం.పి. డి. ఓ. ఆనంద్. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు, పండరి విద్యార్థిని విద్యార్థులు వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండించిన సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్

- డీజే ఎఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ పి నాగేష్



సంగారెడ్డి జిల్లా డిసెంబర్, 11. (ప్రజాక్షేత్రం)

సినీ నటుడు, నిర్మాత మంచు మోహన్ బాబు జర్నలిస్ట్ లపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా మని సంగారెడ్డి జిల్లా యూనియన్ డి,జె,ఎఫ్ ,జనరల్ సెక్రటరీ పి. నాగేష్ అన్నారు.మీడియా ప్రతినిధు లు,జర్నలిస్టు లపై ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛను అణచివేతకు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ప్రయత్నంగా పరిగణించ బడతాయన్నారు.జర్నలిస్టులు సమస్యలను సమాజానికి అవగాహన కల్పించడంలో,ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ,ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అన్నారు. మీడియా స్వేచ్ఛను నిర్భయంగా ప్రోత్సహించేందుకు, జర్నలిస్ట్ ల హక్కులను సంరక్షించేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటనపై దర్యాప్తు జరిపి, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.సినీ పరిశ్రమ, ఇతర ప్రముఖులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నాగేష్ సంగారెడ్డి జిల్లా డీ జే ఎఫ్ జనరల్ సెక్రెటరీ పి. నాగేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



శంకర్ పల్లి డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో నిర్వహించిన సీఎం కప్ - 2024 క్రీడ పోటీలు బుధవారం ముగిశాయి. కోకో, వాలీబాల్, కబడ్డీ క్రీడల్లో గెలిచిన వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు కమిషనర్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుని విజయం వెనుక బాధాకరమైన కథ ఉంటుంది. క్రీడాకారుని ఓటమి వెనుక బాధాకరమైన ముగింపు ఉంటుందన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ప్రతీ క్రీడాకారుడు గెలుపుకోసం మైదానంలో అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విగ్రహాలపై ఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేదా?

- సీఎం రేవంత్రెడ్డికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఫైర్
- 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తారని చెప్పిన రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారు



నర్సాపూర్ నియోజవర్గం డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం)

విగ్రహాల మీద ఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేదాఅని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని నర్సాపూర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బీఆర్ ఎస్ ప్రశ్నించారు.ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకో వడంపై ఉన్న ధ్యాస, పిల్లల భవిష్యత్తుపై లేదాఅని బుధవారం ఒక ప్రకటనలో అడిగారు. రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టుఅని ఆమె ప్రశ్నించారు. పది రోజులు కాకముందే వివిధ జిల్లాలలో సంగారెడ్డి జిల్లా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది ఆస్పత్రి పాలైన దుస్థితి ఉందని తెలిపారు.సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఇంకెంత దారుణ పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు ని పేర్కొన్నారు. రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవు తున్నా, విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడ క పోవడం దుర్మార్గమని విమర్శించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్రెడ్డి మాటలు నీటి మూటలయ్యాయని తెలిపారు. మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు అవుతారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మండల్ యూత్ అధ్యక్షులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓలింపిక్ ఆసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా కొండ విజయ్‌కుమార్

శేరిలింగపల్లి డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):

తెలంగాణ ఓలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా చందానగర్ కు చెందిన కొండ విజయ్ కుమార్ విజయం సాదించారు. బుధవారం యల్ బి స్టేడియంలో నిర్వహించిన ఒలింపిక్ ఆసోసియేషన్ ఏన్నికల ఫలితాల్లో మాజీ పార్లమెంట్ సభ్యుడు జితేందర్ రెడ్డి ప్యానల్ లో భాగంగా సంయుక్త కార్యదర్శిగా విజయం సాదించిన కొండ విజయ్ ను పలువురు అసోసియేషన్ సభ్యులతో పాటు పలు క్రీడ సంఘాల అద్యక్ష, ప్రధాన కార్యదర్శి లు అభినందించారు. ఏన్నికల ఫలితాల అనంతరం రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా విజయం పత్రాన్ని కొండ విజయ్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. వచ్చే ఓలింపిక్ క్రీడల్లో తెలంగాణ నుండి పాల్గొనే క్రీడాకారులు మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తామని తెలంగాణ ఓలింపిక్ అసోయేషన్ నూతన సంయుక్త కార్యదర్శి కొండ విజయ్ కుమార్ తెలిపారు.



## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలి

- పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని.. ఎంఈఓ వెల్లడి.

పెద్దేముల్ డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):

మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని మండల విద్యాధికారి నర్సింగ్ రావు ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ మేరకు పాఠశాలలో బోధన తీరు మరియు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను పరిశీలించి.. ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ మధ్యకాలంలో తరచుగా ఫుడ్ పాయిజన్ కేసులు జరుగుతున్నాయి కాబట్టి మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మెనూ పాటించాలని ఆయన ఆదేశించారు. భోజనం రుచికరంగా ఉండే విధంగా చూడాలని.. ఎలాంటి కలుషితం లేకుండా నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని ఏజెన్సీ నిర్వాహకులకు హెచ్చరించారు. అదేవిధంగా పాఠశాల పరిసరా లు పరిశుభ్రంగా ఉండేటట్లు నాకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు.




# రిజర్వేషన్ సాధనకై దీక్ష

- స్థానిక సర్పంచ్ ఎలక్షన్లు ఎస్సి రిజర్వేషన్ చేయాలి



భూత్పూర్ డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):

భూత్పూర్ మండలం ఎల్కిచర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిజర్వేషన్ చేయాలని స్వతంత్రం ఏర్పడిన నాటి నుండి ఇంతవరకు ఆ గ్రామానికి రిజర్వేషన్ ఇవ్వలేదు రాబోయే ఎలక్షన్ లో అయినా రిజర్వేషన్ కల్పించాలి అంటూ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎల్కిచర్ల నుండి ర్యాలీగా బయలుదేరి భూత్పూర్ చౌరస్తా అంబేద్కర్ స్టాచ్ దగ్గర దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ రిజర్వేషన్ అయినంతవరకు పోరాటం చేస్తామని గత నాలుగు నెలల నుండి కింది స్థాయి అధికారుల నుండి జిల్లా కలెక్టర్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కూడా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మా గ్రామానికి రిజర్వేషన్ వచ్చినంతవరకు మా ఈ పోరాటం ఆపమని మాకు మద్దతు ప్రజాసంఘాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారిని కోరుతున్నాము రిజర్వేషన్ రాకుంటే మా గ్రామంలో దళితులము మేము ఓటు హక్కును వినియోగించుకోమని అవసరమైతే ఎన్నికల బహిష్కరణ కూడా చేస్తామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు, యాదయ్య, అంజయ్య, మల్లేష్, మన్యం, నరేందర్, మహిళలు గ్రామ పెద్దలు యువకులు, గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాళ్ళపల్లి గ్రామం నందు ముస్కు పున్నమ్మ దశరథ గార్ల పుత్రిక ముస్కు కీర్తి గారు మరణించడం జరిగింది.



నాంపల్లి డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం)

తేదీ:11/12/2024 నాడు నేరాళ్ళపల్లి గ్రామం నందు ముస్కు పున్నమ్మ - దశరథ గార్ల పుత్రిక ముస్కు కీర్తి గారు మరణించడం జరిగింది. అది తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ గారు 10000/- రూపాయలు సహాయం అందించడం జరిగింది. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా ఏ సమయం లో కానీ తలుపు తట్టుతే చాలు మనముందుండి పరిస్కరించే గొప్ప నాయకుడు మన గఫార్ గారు.......... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బచ్చనబోయిన రమేష్,మాద రమేష్,గునేబోయిన యాదయ్య,మల్లయ్య ,రాములు ,బచ్చనబోయిన కొండల్ , సత్తయ్య, వెంకన్న,వంగూరి సైదులు,ఉడుత పర్వతాలు,ఎడ్ల వెంకన్న ,శ్రీరాములు ,మేకల రాజు ,కర్నాటి అంజి, పల్లె క్షత్రయ్య, చాంద్ పాషా,సైదుసేన్, హస్సేన్, కొన్రెడ్డి రామస్వామి,మదగొని శ్రీశైలం, బారి యాదయ్య,బాఛనబోయిన చిన్న యాదయ్య , ఉడుత యాదయ్య,ఎదుపుల పెద్ద సైదయ్య,%వీణ% జహంగీర్,వడ్డపల్లి యాదయ్య,పొగాకు నాగరాజు, మేకల పెద్దిరాజు, చాపల వెంకన్న,ఎడ్ల చంద్రయ్య, పొలగొని నాగరాజు,పెద్దులు ఆక నర్సింహ,ఆక లింగయ్య,ఆక ప్రభు,నరసమ్మ ,ఆక యాదయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్‌లో రజత పతకం సాధించిన హైదరాబాద్ విద్యార్థి



శేరిలింగపల్లి డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):

మైసూర్‌లో డిసెంబర్ 05 నుంచి 11 వరకు జరిగిన 62వ జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2024లో తెలంగాణ హైదరాబాద్ కు చెందిన గుడ్ల అర్ణవ్ 2 రజత పతకాలతో మొదటి స్థానంలో నిలిచాడు. సికింద్రాబాద్ మచ్చబొల్లారానికి చెందిన గుడ్ల అర్ణవ్ ఆల్వాల్ లోని భాష్యం స్కూల్ లో 5 వ తరగతి చదువుతున్నాడు. కాగా అర్ణవ్ జిల్లా నుండి 3 బంగారు పథకాలు, రాష్ట్ర స్థాయిలో 3 బంగారు పథకాలు సాధించాడు.ఇప్పటి వరకు అర్ణవ్ ఓపెన్ నేషనల్ స్కేటింగ్ రేసింగ్ లో మొత్తం 5 గోల్డ్ మెడల్స్,2 రజత పతకాలు సాధించాడు.

## ఉపకార్ వైజాగ్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ విజేతగా పోలమాంబ ఎలేవేన్ జట్టు

- విజేత జట్టుకు 5 లక్షలు ప్రైజ్ మనీ
- స్పోర్ట్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్న కంచర్ల అచ్యుతరావు




**విశాఖపట్నం, డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):**

ఉపకార్ వైజాగ్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ విజేత గా పోలమాంబ ఎలేవేన్ జట్టు నిల్చింది. తగరపువలస చిన్న మైదానంలో 10 రోజుల నుంచి ఉత్సాహంగా సాగిన టోర్నీ ముగిసింది. బుధవారం జరిగిన వైజాగ్ వారియర్స్ పోలమాంబ ఎలేవేన్ జట్లు మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పోలమాంబ ఎలేవేన్ విజయం సాధించింది. వైజాగ్ వారియర్స్ జట్టు రన్నర్ స్థానంలో నిలిచింది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి సినీ నటుడు కంచర్ల ఉపేంద్ర బాబు ముఖ్య అతిధిగా హాజరై టోర్నిలో విజేతగా నిలిచిన జట్టుకు 5 లక్షలు, రన్నర్ జట్టుకు మూడు లక్షలు అందచేశారు. ఉపకార్ ట్రస్ట్ అధినేత అచ్యుత రావు ఈ టోర్నమెంట్ కు మెయిన్ స్పాన్సర్ గా నిలిచారు. విశాఖలో స్పోర్ట్స్ కు నిర్వహణకు అచ్యుతరావు పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. యువత చెడు. మార్గం పట్టకుండా సక్ర మార్గంలో పయనించేందుకు క్రీడలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తూ వారిని ప్రోత్సాహిస్తూ స్పాన్సర్ షిప్ ను అందిస్తున్నారు. కార్యక్రమం లో ఉపకార్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్, నాగు, రుణ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలు

**భీంగల్ డిసెంబర్:11(ప్రజాక్షేత్రం):**



భీంగల్ పట్టణంలోని మోక్షనంద ఆశ్రమంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా గీతా జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రభూజి సుందర రుప దాస్ ప్రభుజీ మాట్లాడుతూ ప్రపంచంలోనీ అత్యుత్తమ పవిత్ర గ్రంథం భగవద్గీత అని తెలుపుతూ "గీ"అనే అక్షరం త్యాగాన్ని బోధిస్తుంది."త" అనే అక్షరం తత్వాన్ని అంటే ఆత్మ స్వరూపాన్ని ఉపదేశిస్తుంది. భగవద్గీత మహాభారతం యుద్ధానికి ఆదిలో ఆవిర్భవించింది. దాయాధులైన కౌరవ పాండవులు రాజ్యాధికారం కోసం యుద్ధానికి సిద్ధమయ్యారు. భగవద్గీత లోని మొత్తం 18 అధ్యాయాలు ఉన్నాయి. ఒక్కొక్క అధ్యాయాన్ని ఒక్కొక్క "యోగము" అని చెబుతారు. వీటిలో 1 నుండి 6 వరకు అధ్యాయాలను కలిపి "కర్మషట్కము"అని అంటారు. 7 నుండి 12 వరకు అధ్యాయాలను "భక్తి షట్కము"అని అంటారు. 13 నుండి 18 వరకు "జ్ఞాన షట్కము"అంటారు అని తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థి , విద్యార్థులచే నాట్య , నృత్యాల కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద గోపాల ఆనంద్ దాస్, రాజేంద్ర ప్రభు,ఉష శ్రీదేవి, శ్రీనివాస్,దత్తు,దడివే లక్ష్మీనారాయణ,శివ, సనాతన,నరేష్,గంగాధర్, నవీన్,ప్రశాంత్,రాజేందర్, బాపూరావు,పురస్తు లింబాద్రి,మతాజీలు, సుమారుగా 200 మందికి పైగా హరే కృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## భీంగల్ కృషి హైస్కూల్‌లో సీఎం కప్

- 2024 మున్సిపల్ స్థాయి క్రీడలు ప్రారంభం



**భీంగల్ డిసెంబర్ :11(ప్రజాక్షేత్రం) :**

భీంగల్ పట్టణంలోని కృషి హైస్కూల్ లో మున్సిపల్ స్థాయి సీఎం కప్ - 2024 క్రీడలను మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, సురేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయాలనే సంకల్పంతో పట్టణ, గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందని అన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను గుర్తించి వారిలో గల ప్రతిభను రాష్ట్ర,జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశ్యమన్నారు. క్రీడలకు మున్సిపాలిటీ తరపున అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వై.రామకృష్ణ ,కౌన్సిలర్ సిహెచ్ గంగాధర్, ధారావత్ లింగయ్య, సతీష్ గౌడ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జె జె నర్సయ్య,అనంత రావు, మల్లెల లక్ష్మణ్,సతీష్ , భూషణ్,ఎంఈఓ స్వామి, మేనేజర్ నరేందర్, టోర్నమెంట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ ఎస్.రమణమూర్తి, అజిత్ రెడ్డి,పీటీలు లింగం, నరేష్ ,గంగాధర్, సత్యనారాయణ,రోహిత్, క్రీడాకారులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని జ్యుడీషియల్ కమిషన్కు వినతి

**వలిగొండ డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం)**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ ఏకసభ్య విచారణ కమిషనర్ చైర్మన్ డాక్టర్ షమీం అక్తర్ నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమములో భువనగిరి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి కార్యదర్శి కాశమల్ల శేఖర్ నరేందర్ రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక దాడుల పై అవగాహన కల్పించడమే కిషోరి వికాస లక్ష్యం..

- మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోరి వికాసం శిక్షణ...




**శంఖవరం డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం ప్రతినిధి)**



బాల్య వివాహాలు, లైంగిక దాడులు వేధింపులపై గ్రామ మండల స్థాయిలో కిశోర బాలికల అవగాహన కలిగించినప్పుడే కిషోరి వికాస లక్ష్యం నెరవేరుతుందని ఇన్స్టిట్యూషనల్ కేర్ పర్యవేక్షణ అధికారి కె. శ్రీనివాస్ వ్యక్తం చేశారు. మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ శంఖవరం ప్రాజెక్ట్ సిడిపిఓ టిడిఆర్ పద్మావతి ఆధ్వర్యంలో కిషోర్ వికాసం పై మండల స్థాయిలో శిక్షకులకు శిక్షణ కార్యక్రమం శంఖవరం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టిట్యూషనల్ కేర్ పర్యవేక్షణ అధికారి కె. శ్రీనివాస్,1098 జిల్లా కోఆర్డినేటర్ బి శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ ఎస్ శర్మ, స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్యులు ఎస్ఎస్ రాజీవ్ కుమార్, ఐసిడిఎస్ శంఖవరం ప్రాజెక్ట్ సిడిపిఓ టిడిఆర్ పద్మావతి, మండల విద్యాశాఖ అధికారి-2 టి. గోవిందు, అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్ జి. శ్రీ హరి బాబు, ప్రత్తిపాడు న్యాయవాదులు అవసరాల దేవి, బి. శివ, సూర్య ప్రకాష్, ఐసిడిఎస్ శంకవరం ప్రాజెక్ట్ సూపర్వైజర్లు అరుణశ్రీ, వి. రజిని హాజరై కిషోరి వికాసం పై పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో లు, మహిళ పోలీసులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఎల్హెచ్పి లు, ఏఎన్ఎం లు, అంగన్వాడి టీచర్లకు, వెలుగు సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ ఎస్ శర్మ మాట్లాడుతూ, బాల్య వివాహాలు నివారించాలని బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. పిల్లలకు అవసరమైన నాణ్యమైన విద్య అవకాశాలు కల్పించి వారి భవిష్యత్తుకి బంగారు బాట వేయాలని అన్నారు. అనంతరం శంకవరం స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్యులు ఎస్ఎస్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ, నైపుణ్యం ఉపాధి ఉన్నత మరియు సాంకేతిక విద్యా అవకాశాలు అందించి ఉపాధి అవకాశాలు సాధించాలని, ఒక విద్యార్థి అభివృద్ధి కుటుంబ అభివృద్ధి దేశ ప్రగతి అని తెలియజేయాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యం అందించి రక్తహీనత లోప పోషణ నివారించాలన్నారు. అనంతరం మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ శంఖవరం ప్రాజెక్ట్ సిడిపిఓ పిడిఆర్ పద్మావతి మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత మరియు రుతుస్రావ పరిశుభ్రత అవగాహన కలిగి ఉండాలని, లైంగిక వేధింపుల నుండి రక్షణ కలిగే విధంగా జాగ్రత్తలు పాటించాలని, ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్చుకొని, యోగ అభ్యసించాలని అన్నారు. మానవ అక్రమ రవాణాలు అరికట్టాలని, లింగ వివక్షత లేకుండా ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా పెంచాలని అన్ని అవకాశాల్లో సమానత్వం పాటించాలని తగు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూషనల్ కేర్ పర్యవేక్షణ అధికారి కె. శ్రీనివాస్,1098 జిల్లా కోఆర్డినేటర్ బి శ్రీనివాస్ పౌష్టికాహారం ఆరోగ్యం పరిశు భ్రత రుతుస్రావం బాల్య వివాహాలు బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు వేధింపులు తదితర అంశాలపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి ఫోర్జరీ చేసి భూమి మాది అని బెదిరింపులు

- నాకు న్యాయం చేయండి నా భూమి నాకు కావాలి
- కొందరు బడా వ్యక్తులు వచ్చి రౌడీలను గుండాలను దింపి మమ్మల్ని కొట్టుతున్నారు
- మహేశ్వర గ్రామానికి చెందిన ఆలే చిన్న బాలయ్య





**మహేశ్వరం, డిసెంబర్ 11,(ప్రజా క్షేత్రం)**

నాకు న్యాయం చేయండి నా భూమి నాకు కావాలని తుమ్మలూరు గ్రామానికి చెందిన ఆలే చిన్న బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామంలో ఆలే చిన్న బాలయ్య తండ్రి పేరు చిన్న సత్తయ్య మా భూమి కొంతమంది నకిలీ పాత్రలు సృష్టించి మమ్మల్ని బెదిరిస్తున్నారని బాలయ్య రైతు ఆవేదన వ్యక్తం చేశారు.నేను అనగా ఆలే చిన్న బాలయ్య తండ్రి పేరు చిన్న సత్తయ్య, అను నేను రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గ, మహేశ్వరంమండలం, మహేశ్వరం రెవెన్యూలో గల 1980లో సర్వేనెంబర్ 208,209, గల భూమిని నేను నా కుమారులు కలిసి కొనుగోలు చేశాను అట్టి భూమిలో నే మేము 1980 నుంచి ఇప్పటివరకు వ్యవసాయం చేస్తూ జీవన ఉపాధి సాగిస్తున్నామని కొందరు వ్యక్తులు మా యొక్క డాక్యుమెంట్ను ఫోర్జరీ చేసి నేను అమ్మినట్టుగా దొంగ డాక్యుమెంట్స్ సృష్టించారు. మా పొలంలో మేము వ్యవసాయం చేస్తున్నమని కొందరు బడా వ్యక్తులు వచ్చి రౌడీలను గుండాలను దింపి మమ్మల్ని కొట్టుతున్నారు మేము 1980 నుంచి పొజిషన్ లోనే ఉండి వ్యవసాయం చేస్తున్నాము ఈమధ్య కాలంలో స్థానిక రాజకీయ నాయకులు పోలీసు వారితో మమ్మల్ని కొట్టిస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు మా భూమిలో మాకు రానీయకుండా కొంతమంది రౌడీలను తీసుకొని వారితోపాటు పోలీసులను దింపి సివిల్ విషయంలో పోలీసులు కూడా జొరబడి మాపై కేసులు బనాయిస్తూ మమ్ములను భయపెడుతూ ఉన్నారని మేము సర్దార్ రామావత్ అడ్వకేట్ ని కలిసి వివరించాము వారితో రంగారెడ్డి కోర్టు నందు సివిల్ దావా వేయడం జరిగిందని ఓ ఎస్ -689/24

## మీనాపల్లి కలాన్‌లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ

**నవాబు పేట డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**



ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని మీనాపల్లి కలాన్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు వికారాబాద్ జిల్లా ఎం ఎస్ పి సీనియర్ నాయకులు గుట్టకింది రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్ర నాగేష్ మాదిగ, అధికార ప్రతినిధి సి ప్రభాకర్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎన్ గణేష్ మాదిగ, దిలీప్ కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జే మహేందర్ మాదిగ, కార్యదర్శి ఎన్ సాయికిరణ్ కుమార్ ఈశ్వర్ మాదిగ, కోశాధికారి బంధ య్య మాదిగ, ప్రచార కార్యదర్శి ఎన్ ప్రభాకర్ మాదిగ, శివ ప్రసాద్ మాదిగ, కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ మాదిగ, తరుణ్ కుమార్ మాదిగ, ప్రభాస్ మాదిగ, బాబేష్ మాదిగ, గౌరవ సల హాదారులు కిష్టయ్య మాదిగ, భుజంగం మాదిగ, బుచ్చయ్య మాదిగ, చంద్రయ్య మాదిగ, ఈ కమిటీ గ్రామ పెద్దల సమక్షం లో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ మాదిగ, శివలింగం మాదిగ, రాజేందర్ మాదిగ, బందయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులకు అస్వస్థత

**జగిత్యాల డిసెంబర్ 11 (ప్రజాక్షేత్రం):**



కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులకు అస్వస్థత జగిత్యాల జిల్లా సారంగపూర్‌లోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యానికి గురైన విద్యార్థినులను జగిత్యాలలోని జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థినుల పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలుస్తోంది. కస్తూర్బా బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిందా? లేదా మరే కారణంతోనైనా విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారా అన్న విషయం తెలియాల్సి ఉంది. కాగా, రెండు రోజులుగా చలి తీవ్రత పెరగడంతోనే అనారోగ్యానికి గురై ఉండొచ్చని కస్తూర్బా పాఠశాల సిబ్బంది చెబుతున్నారు. ఇదిలా ఉంటే గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు నిత్యకృత్యంగా మారుతున్నాయి. నిన్న వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది ఆస్పత్రిలో చేరారు. ఆ మరుసటి రోజే జగిత్యాల జిల్లాలో విద్యార్థినులు అస్వస్థతకు గురవ్వడం ఆందోళనకు గురిచేస్తోంది.

## వెల్డింగ్ ఇన్స్టిట్యూట్ అసోసియేషన్‌కు అండగా నేనుంటా ఎమ్మెల్యే పల్లా




**గాజువాక, డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):**

ఆటోనగర్‌లో ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు ని ఘనంగా సన్మానించారు.. అసోసియేషన్ అధ్యక్షులు కరణం కనకరావు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు.. అధ్యక్షులు కనకరావు మాట్లాడుతూ... తమ అసోసియేషన్ కు అండదండగ వుండేలా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుని గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ...ట్రైనింగ్ తీసుకున్న పిల్లల భవిష్యతుకు భరోసా ఇచ్చే వారీగా అసోసియేషన్ నిలబడాలని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ఎన్నో జీవితాలు ట్రైనింగ్ సెంటర్లా మీద ఆధార్ పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.. భవిష్యత్తు లో ఎలాంటి ప్రమాదాలు జరిగిన ట్రైనింగ్ తీసుకున్న విద్యార్థుల కోసం అసోసియేషన్ నిలబడాలని సూచించారు.. అసోసియేషన్ కు కచ్చితంగా స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి వేంకట రమణ,వైస్ ప్రెసిడెంట్ పాపారావు, అసోసియేషన్ ప్రతినిధులు ప్రసాద్, రమణ, అచ్చిబాబు, శ్రీహరి, పరదేశీ, మురళి కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.